సాక్షి అల్లూరి సీతారామరాజు జిల్లా

శనివారం, 20, ఆగస్టు, 2022



కుండపోతగా వర్షాలు

జిల్లాలోని పలు మండలాల్లో శుక్రవారం భారీ వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలు, వ్యవసాయ భూములు నీటితో నిండి చెరువులను తలపించాయి.

2లో

మిన్నంటిన సంబరం..



శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు జిల్లాలో ఘనంగా నిర్వహించారు. చిన్నికృష్ణుడు, రాధ, గోపిక వేషధారణలో చిన్నారులు అలరించారు. ఉట్టి కొట్టేందుకు పోటీపడ్డారు. వాడవాడలా సంబరాలు మిన్నంటాయి.

పక్కాగా ఈ–పంట

- వచ్చేనెల 5లోగా శతశాతం లక్ష్యం పూర్తికి చర్యలు
- జిల్లాలో 1,02,092 హెక్టార్లలో ఖరీఫ్ సాగు

సాక్షి, పాడేరు : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఖరీఫ్ సీజన్‌లో ఈ–పంట నమోదును వ్యవసాయశాఖ పక్కాగా, పారదర్శకంగా నిర్వహిస్తోంది. ఈ నెల 15 నుంచి ఈ–పంట నమోదును ప్రారంభించారు. ప్రస్తుతం అన్ని ప్రాంతాల్లో మండల వ్యవసాయ, రెవెన్యూ అధికారులతో పాటు అన్ని ఆర్‌బీకేల వ్యవసాయ అసిస్టెంట్లు, ఉద్యానవన శాఖ అధికారులు పంట నమోదులో నిమగ్నమై ఉన్నారు. వ్యవసాయశాఖ అనుబంధ విభాగాల బృందాలు పొలం బాట పట్టాయి.

జిల్లాలోని 22 మండలాల పరిధిలో ఖరీఫ్‌లో 1,02,092 హెక్టార్లలో వివిధ పంటలు సాగవుతున్నాయి. గోదావరి, శబరి నదుల వరద ఉధృతి కారణంగా విలీన నాలుగు మండలాల్లోని ముంపు గ్రామాల్లో మాత్రం ఈ ఏడాది ఖరీఫ్ వ్యవసాయానికి ఇబ్బందులు తలెత్తాయి. మిగిలిన 18 మండలాల్లో వ్యవసాయ పనులు ఆశాజనకంగా ఉన్నాయి. జిల్లాలో ప్రధానంగా వరి 59,189 హెక్టార్లలో సాగుచేస్తుండగా, మిగిలిన విస్తీర్ణంలో ఉద్యానవన, వాణిజ్య, చిరుధాన్యాల పంటలను సాగు చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ–పంట నమోదును వచ్చే నెల 5వ తేదీ నాటికి శతశాతం పూర్తిచేయాలనే లక్ష్యంతో వ్యవసాయ, అనుబంధ విభాగాల అధికారులు పనిచేస్తున్నారు.

జిల్లాలో వివిధ పంటల సాగు వివరాలు :

పంట	హెక్టార్లలో
వరి	59,189
జొన్నలు	5,056
రాగులు	16,919
కొర్రలు	160
సామలు	4,529
కంది	1,106
పెసర	248
మినుము	1,137
వేరుశనగ	1,313
పత్తి	5,000
మిరప	355
చెరకు	138
పొగాకు	268
పసుపు	6,158



అరకులోయ మండలం పెదలబుడు సమీపంలో ఈ–పంట నమోదుకు రాగులు పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి నందు, ఇతర అధికారులు

'ఈ–పంట'తో ప్రయోజనాలు

ప్రభుత్వం ఈ–పంట నమోదును ప్రతి ఏడాది అమలు చేస్తోంది. ఈ–పంట నమోదుతో రైతులు పలు ప్రయోజనాలు పొందవచ్చు. రైతులు సాగు చేసిన అన్ని పంటలను ప్రభుత్వ వెబ్‌సైట్‌లో నమోదు చేయడంతో పాటు పంట విస్తీర్ణం కూడా లెక్కిస్తారు. పంట సాగుదారుల ఫొటోలు కూడా ఈ–పంట నమోదుతో పాటు అప్‌లోడ్ చేస్తారు. ఈ–పంట నమోదు ద్వారా ప్రభుత్వం అమలు చేసే అన్ని సంక్షేమ పథకాలతో పాటు పంటల బీమా సౌకర్యం రైతులకు మిగతా 2వ పేజీలో ▶

న్యూస్‌రీల్

కొత్తగా 17 ఆధార్ కేంద్రాల ఏర్పాటు

- విద్యార్థుల కోసం ఐదు మొబైల్ యూనిట్లు
- కేంద్రాల పనితీరుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ
- రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే



మాట్లాడుతున్న పీవో సూరజ్ గనోరే

రంపచోడవరం: స్థానిక ఐటీడీఏ పరిధిలో కొత్తగా 17 ఆధార్ కేంద్రాలు, ఐదు మొబైల్ యూనిట్లు ఏర్పాటు చేయనున్నట్టు రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్‌గనోరే తెలిపారు. స్థానిక ఐటీడీఏ సమావేశం హాలులో శుక్రవారం ప్రాజెక్టు మానటరింగ్ యూనిట్ అధికారులు, ఐటీ కన్సల్టెంట్ అధికారితో ఆధార్ కేంద్రాల ఏర్పాటుపై పీవో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ కార్డుల్లో తప్పులు నమోదు కావడంతో చాలా మంది ఇబ్బందులు పడుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని కొత్త ఆధార్ కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వానికి మిగతా 2వ పేజీలో ▶

దూరవిద్య డిగ్రీ ప్రవేశాలు ప్రారంభం

సాక్షి, పాడేరు: డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో ప్రవేశాలు ప్రారంభమైనట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనుము చిట్టబ్బాయి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రవేశాలు పొందేందుకు ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, ఓపెన్ ఇంటర్ పాసైన విద్యార్థులు సంబంధిత వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకున్న అనంతరం అప్లికేషన్ డౌన్‌లోడ్ చేసుకుని సహాయ కేంద్రంలో వెరిఫికేషన్ చేసుకోవాలన్నారు. దరఖాస్తుతో పాటు టెన్త్, ఇంటర్ ధ్రువీకరణపత్రాలు, ఆధార్‌కార్డు, కులధ్రువీకరణ పత్రాలు రెండు సెట్‌ల జెరాక్స్ కాపీలతో పాటు రెండు పాస్‌ఫొటోలు జతచేయాలని సూచించారు. ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దూరవిద్య డిగ్రీ ప్రవేశాలకు ఈనెల 30వ తేదీ వరకు గడువు ఉందని తెలిపారు.

ట్యూషన్ ఫీజు చెల్లించాలి

ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు ఈ నెల 30లోపు ట్యూషన్ ఫీజు చెల్లించాలని సహాయ కేంద్రం కోఆర్డినేటర్ ఎ.మురళీధరరావు ఓ ప్రకటనలో తెలిపారు. ట్యూషన్ ఫీజు చెల్లించని అభ్యర్థులు తదుపరి పరీక్ష ఫీజులు చెల్లించేందుకు అనర్హులని, తప్పనిసరిగా ట్యూషన్ ఫీజు గడువులోగా ఆన్‌లైన్లో చెల్లించాలని పేర్కొన్నారు. వివరాలకు 9490458695, 9494372020 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

గుర్రగరువులో ఇద్దరు శిశువుల మృతి

- మరో 12 మంది చిన్నారులకు జ్వరాలు
- ఆందోళనలో గ్రామస్తులు
- వైద్య శిబిరం ఏర్పాటు
- శిశువుల మృతిపై విచారణకు కలెక్టర్ ఆదేశం



జ్వరపీడితులకు వైద్య సేవలు అందిస్తున్న వైద్య సిబ్బంది



గుర్రగరువులో మృతి చెందిన శిశువులు ప్రవల్లిక, నిత్య

సాక్షి,పాడేరు: మండలంలోని మోదాపల్లి పంచాయతీ గుర్రగరువు ఆదివాసీ గ్రామంలో శుక్రవారం ఉదయం ఇద్దరు శిశువులు అనారోగ్యంతో మృతి చెందారు. మూడు నెలల వయసున్న శిశువులు పాంగి ప్రవల్లిక, పాలికి నిత్యలు గంట వ్యవధిలోనే మరణించారు. మరో 12 మంది చిన్నారులు జ్వరంతో బాధపడుతున్నారు. పాంగి ప్రవీణ్‌కుమార్ కుమార్తె ప్రవల్లిక(3నెలలు) గురువారం రాత్రి అస్వస్థతకు గురైంది. జ్వరంరావడంతో పాటు వాంతిఅయినప్పటికీ రాత్రి సమయం కావడంతో సకాలంలో వైద్య సేవలు కల్పించలేకపోయారు. శుక్రవారం ఉదయం శిశువును ఆస్పత్రికి తీసుకువెళ్లేందుకు తల్లిదండ్రులు సిద్ధమవుతున్న సమయంలో మృతి చెందింది. ఇదే గ్రామంలోని పై వీధికి చెందిన పాలికి గోవింద్ కుమార్తె నిత్య(3నెలలు)కు వాంతి అయింది. జ్వరం రావడంతో ఆస్పత్రికి తీసుకువెళ్లేందుకు సిద్ధమవుతున్న సమయంలో ఈ శిశువు కూడా మృతి చెందింది. గంట వ్యవధిలో ఇద్దరు శిశువులు మృతి చెందారు. మృతి చెందిన శిశువులిద్దరూ తొలి కాన్పులో పుట్టినవారే. ప్రవల్లిక తల్లి పాంగి సింగారి(22) వారం రోజుల నుంచి మలేరియాతో బాధపడుతూ ఓ ప్రైవేటు వైద్యుడి వద్ద చికిత్స పొందుతోంది. ఆమె కుమార్తె ప్రవల్లిక మృతికి గల అనారోగ్య సమస్యలు మాత్రం చెప్పలేకపోతున్నారు.

12 మంది చిన్నారులకు జ్వరాలు

ఈ గ్రామంలో 12 మంది చిన్నారులు జ్వరంతో అస్వస్థతకు గురయ్యారు. నీరు కలుషితం మిగతా 2వ పేజీలో ▶

పారదర్శకంగా వైఎస్సార్‌సీపీ కమిటీలు

– ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

సాక్షి, పాడేరు: వైఎస్సార్‌సీపీ సంస్థాగత జిల్లా, మండల, అనుబంధ విభాగాల కమిటీలను పారదర్శకంగా ఏర్పాటు చేస్తామని పాడేరు ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షురాలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి తెలిపారు. తన క్యాంపు కార్యాలయంలో పాడేరు మండలానికి సంబంధించి 23 పంచాయతీల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. పంచాయతీల వారీగా పార్టీ నాయకులు, కార్యకర్తల పనితీరును తెలుసుకున్నారు. కమిటీల నియామకాలకు సంబంధించి సర్పంచులు, ఎంపీటీసీల నుంచి అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు అన్ని కమిటీల్లో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. అన్ని వర్గాలకు తగిన ప్రాధాన్యం మిగతా 2వ పేజీలో ▶

క్లుప్తంగా...

ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సింహాచలం



డీఈవో డాక్టర్ రమేష్ నుంచి నియామక ఉత్తర్వులు అందుకుంటున్న పీడీ సోమేలి సింహాచలం

సాక్షి, పాడేరు: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సీనియర్ పీడీ సోమేలి సింహాచలంను విద్యాశాఖ నియమించింది. ఈ మేరకు డీఈవో డాక్టర్ పి.రమేష్ నుంచి పీడీ సింహాచలం శుక్రవారం ఉత్తర్వులు అందుకున్నారు. సింహాచలం పాడేరు మండలం దిగుమోదాపుట్టు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఎస్‌జీఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రెండు సంవత్సరాల పాటు బాధ్యతలు నిర్వహించనున్నారు.

కొత్తగా 17 ఆధార్ కేంద్రాల ఏర్పాటు

▶ 1వ పేజీ తరువాయి

ప్రతిపాదనలు పంపినట్టు చెప్పారు. దుశ్చర్తి, ఇందుకూరుపేట, లక్కొండ, సున్నంపాడు, పోక్సుపేట, బొడ్డగుండి, పి.ఎర్రగొండ,జడ్డంగి, దుసారపాములో మొత్తం తొమ్మిది ఆధార్ కేంద్రాలు ఉన్నట్టు తెలిపారు. ఇవి కాకుండా డి.భీమవరం, రాయిపల్లి, కొనలోవ, అడ్డతీగల సచివాలయం-2లో ఒకటి, ఇందుకూరు, గంగవరం,నెల్లిపూడి, మొల్లేరు, జడేరు, రాజవొమ్మంగి గ్రామ సచివాలయం-1 ఒకటి ,వేములకొండ,పెద్దగెద్దాడ, మడిచర్ల, బోలగొండ, బి. వెలమలకోట, కె.ఎర్రగొండలో కొత్తగా 17 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ఆయా గ్రామ సచివాలయాలల్లోని డిజిటల్ అసిస్టెంట్‌లు ఆధార్ కేంద్రాల ఆపరేటర్లుగా బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆధార్‌కార్డుల్లో తప్పులు సరిచేసేందుకు, కొత్తగా కార్డులు జారీ చేసేందుకు ఐదు మొబైల్ ఆధార్ యూనిట్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రతి నెల మొదటి వారంలో ఆధార్ కేంద్రాల పనితీరుపై పర్యవేక్షించనున్నట్టు చెప్పారు.

పారదర్శకంగా వైఎస్సార్‌సీపీ కమిటీలు

▶ 1వ పేజీ తరువాయి

ఉంటుందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా కమిటీలన్నీ చురుగ్గా పనిచేయాలని ఎమ్మెల్యే కోరారు. వైస్ ఎంపీపీ కుంతురు కనకాలమ్మ, సర్పంచుల ఫోరం ప్రతినిధులు బసవన్నదొర, సీదరి రాంబాబు, గబ్బాడ చిట్టిబాబు, లకే పార్వతమ్మ, ఎంపీటీసీ సభ్యులు కుంతురు నర్సింహమూర్తి, రామకృష్ణ పాత్రుడు, మాజీ ఎంపీపీ సీదరి మంగ్గన్నదొర, మాజీ సర్పంచ్ కన్నాపాత్రుడు, సర్పంచులు పాల్గొన్నారు.

కుండపోతగా వర్షాలు



ఉరకలేస్తున్న పెదబయలులో రెయ్యలగెడ్డ



అరకులోయలో కురుస్తున్న వర్షం



వర్షంతో నిర్మానుష్యంగా మారిన పాడేరు వారపుసంత

సాక్షి, పాడేరు: జిల్లాలోని పలు మండలాల్లో శుక్రవారం భారీ వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలు, వ్యవసాయ భూములు నీటితో నిండి చెరువులను తలపించాయి. పాడేరు పట్టణంలో మధ్యాహ్నం 12గంటల సమయంలో వర్షం తెరిపినిచ్చినప్పటికీ మళ్లీ 2గంటల నుంచి కుండపోతగా వర్షం కురిసింది. రంపచోడవరం డివిజన్ పరిధిలోని చింతూరు, వీఆర్‌పురం, మారేడుమిల్లి, అడ్డతీగల, వై.రామవరం, రంపచోడవరం తదితర మండలాల్లో వర్షాలు కురుస్తున్నాయి. జి.మాడుగుల, పెదబయలు,ముంచంగిపుట్టు, అరకులోయ, అనంతగిరి, హుకుంపేట, డుంబ్రిగుడ, చింతపల్లి, జీకే వీధి మండలాల్లో వర్షాలు కురుస్తుండడంతో ప్రధాన గెడ్డలు, వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పాడేరు, అనంతగిరి, లంబసింగి ఘాట్‌రోడ్డుల్లో ఉదయం నుంచి వర్షం కురుస్తూనే ఉంది.

వర్షం కారణంగా పాడేరు, అరకు వారపుసంతలకు ఆటంకం ఏర్పడింది. పాడేరు పట్టణంలో జరిగిన సంతకు వచ్చిన వ్యాపారులు, గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చలిగాలులు కూడా విజృంభిస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తుండడంతో అన్ని మండలాల రెవెన్యూ అధికారులను కలెక్టర్ సుమిత్‌కుమార్ అప్రమత్తం చేశారు.

మండలాల వారీగా వర్షపాతం వివరాలు(మిల్లీమీటర్లలో) : ముంచంగిపుట్టు-64.2, జీకే వీధి-52.6, జి.మాడుగుల-49.2, హుకుంపేట-48.2, పాడేరు-35.4, మారేడుమిల్లి-26.8,డుంబ్రిగుడ-25.4, అరకులోయ-23.6, అనంతగిరి-22.4,చింతపల్లి-17.8,పెదబయలు-15.4, కొయ్యూరు-7.2, గంగవరం-8.4, అడ్డతీగల-6.8, చింతూరు-6.2, వై.రామవరం-5.2, వీఆర్.పురం-4.8, రంపచోడవరం-4.2 , రాజవొమ్మంగి-4.2.

గుర్రగరువులో ఇద్దరు శిశువుల మృతి

▶ 1వ పేజీ తరువాయి





జ్వరంతో బాధపడుతున్న కొర్రా సారిక, కొర్రా సాత్విక



గ్రామంలో విచారణ జరుపుతున్న టీబీ కంట్రోల్ అధికారి డాక్టర్ విశ్వేశ్వరనాయుడు

అవడం వల్లే జ్వరాలు సోకుతున్నాయని గ్రామస్తులు వాపోయారు. కిల్లో గాయత్రి(04), సుమిత్రదేవి(02), ప్రతాప్ చందు(02), మర్రి సంజన(05), టింకు(03), అనూరాధ(06), పాంగి మేఘన(07), పూజ (04), మర్రి సాహద్(03), కొర్ర సారిక(02), సాత్విక(05), రేఖ(08) అనే చిన్నారులతో పాటు లింగేశ్వరరావు(49)లు అస్వస్థతకు గురయ్యారు. కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ ఆదేశాల మేరకు గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈదులపాలెం ఆస్పత్రి సిబ్బంది సేవలు అందిస్తున్నారు. జ్వరపీడితులకు రక్తపరీక్షలు చేశారు. గ్రామంలో మొత్తం 60 మందికి వైద్య సేవలందించి, మందులు పంపిణీ చేశారు. ఇక్కడ జ్వర పీడితులంతా పూర్తిగా కోలుకునేంత వరకు వైద్య శిబిరాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.

టీబీ కంట్రోల్ అధికారి విచారణ

ఇద్దరు శిశువుల మృతిపై కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ తమర్భ విశ్వేశ్వర నాయుడు విచారణ చేపట్టారు. గ్రామానికి వెళ్లి చిన్నారుల మృతదేహాలను ఆయన పరిశీలించారు. తల్లిదండ్రులతో మాట్లాడి అనారోగ్య సమస్యలను తెలుసుకున్నారు. గ్రామంలోని గిరిజనులు వినియోగిస్తున్న తాగునీటి వనరుల శాంపిళ్లను సేకరించారు. కొండ పైనుంచి వస్తున్న గ్రావిటీ పథకం నీటినే వినియోగిస్తున్నారని, ఆ నీరు కలుషితమవడం వల్లే తరచూ వ్యాధుల బారిన పడుతున్నారని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు పాలికి లక్కు తెలిపారు. గ్రామంలోని గిరిజనులందరికీ సురక్షిత తాగునీటిని అందించాలని, జ్వరాలతో బాధపడుతున్న చిన్నారులందరికీ మెరుగైన వైద్య సేవలు కల్పించాలని ఆయన కలెక్టర్, ఇతర అధికారులను కోరారు.

జ్వరపీడితులకు మెరుగైన వైద్య సేవలు : ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

సాక్షి,పాడేరు : గుర్రగరువులో ఇద్దరు శిశువులు అనారోగ్యంతో శుక్రవారం ఉదయం మృతి చెందిన సంఘటనపై పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి విచారం వ్యక్తం చేశారు. గ్రామంలోని మరికొంత మంది చిన్నారులకు జ్వరాలు సోకడంతో వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో ఆమె మాట్లాడారు. డీఎంహెచ్‌వో డాక్టర్ బి.సుజాతతో గుర్రగరువు గ్రామంలో చేపట్టాల్సిన వైద్య ఆరోగ్య కార్యక్రమాలపై ఎమ్మెల్యే సమీక్షించారు. గ్రామంలో అనారోగ్య పరిస్థితులు తగ్గేంత వరకు పూర్తిస్థాయిలో వైద్య శిబిరాలు నిర్వహించాలని, వైద్య సిబ్బంది ఇంటింటా తిరిగి గిరిజనులకు వైద్య సేవలు కల్పించాలని, గ్రావిటీ తాగునీటి పథకాన్ని క్లోరినేషన్ చేయాలని ఆదేశించారు. శనివారం ఉదయం ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి గుర్రగరువు గ్రామాన్ని సందర్శించనున్నారు.

పక్కాగా ఈ-పంట

▶ 1వ పేజీ తరువాయి



పంట భూమిలో రైతు ఫొటో తీస్తున్న ఈ-పంట నమోదు అధికారులు

అందుబాటులోకి వస్తుంది. ప్రభుత్వం కల్పించే అన్ని ప్రయోజనాలు పొందేందుకు రైతులు అర్హులవుతారు. ఆయా పంటల సాగు విస్తీర్ణం బట్టి వచ్చే ఖరీఫ్ నాటికి అవసరమైన విత్తనాలు సిద్ధం చేసే వీలుంటుంది. వైఎస్సార్ రైతు భరోసా, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి వంటి కార్యక్రమాలను రైతులకు పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు కూడా ఈ-పంట నమోదు ఎంతో దోహదం చేస్తుంది.

పారదర్శకంగా నమోదు



జిల్లా వ్యాప్తంగా ఈ-పంట నమోదును పారదర్శకంగా చేపడుతున్నాం. ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని పంటల సాగును తమ బృందాలు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాయి. కొన్ని చోట్ల డ్రోన్లను కూడా ఉపయోగిస్తాం. ఈ-పంట నమోదు ఆయా సాగుదారుల సమక్షంలోనే జరుగుతుంది. ఆ పంట భూమితో పాటు రైతు ఫొటోను అప్‌లోడ్ చేస్తాం. నెట్ సంకేతాలు లేనిచోట ఆఫ్‌లైన్‌లో నమోదు చేస్తున్నాం.

– ఎస్.బి.ఎస్.నందు, జిల్లా వ్యవసాయ అధికారి

నిండు గర్భిణి ప్రసవ వేదన

- ఫీడర్ అంబులెన్స్‌లో తరలిస్తుండగా ప్రసవం
- మార్గమధ్యంలో పండంటి బిడ్డకు జననం

గూడెంకొత్తవీధి : ఓ నిండు గర్భిణి పురిటి నొప్పులతో బాధపడుతుండగా ఫీడర్ అంబులెన్సు సాయంతో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే పండంటి బిడ్డకు జన్మనిచ్చిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే...మండలంలోని పిల్లిగొంది గ్రామానికి చెందిన వంతాల శాంతి 9 నెలల గర్భవతి. శుక్రవారం ఆమెకు పురిటినొప్పులు రావడంతో ఆశా కార్యకర్త, కుటుంబ సభ్యులు పెదవలస ఆరోగ్య కేంద్రానికి సమాచారం అందించారు. గ్రామానికి రహదారి సక్రమంగా లేక ఫీడర్ అంబులెన్సుకు సమాచారం ఇవ్వడంతో డ్రైవర్ జోరంగి గాంధీ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే ఆమె ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం ఆమెను పెదవలస ఆస్పత్రికి తరలించి వైద్య సేవలు కల్పిస్తున్నారు. ప్రస్తుతం తల్లి,బిడ్డ క్షేమంగా ఉన్నారు. గతంలో ఈ గ్రామాన్ని పర్యటించిన ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి గ్రామస్తులు రహదారి నిర్మించాలని విన్నవించారు. దీంతో రహదారికి ఏర్పాటుకు నిధులు మంజూరు చేశారు. అయితే ఇప్పటి వరకు రహదారి పనులు ప్రారంభం కాలేదు. అత్యవసర సమయాల్లో ఆస్పత్రులు, వారపుసంతలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, అధికారులు చొరవ తీసుకుని రహదారి నిర్మాణం చేపట్టాలని పిల్లిగొంది గ్రామస్తులు కోరుతున్నారు.



ఫీడర్ అంబులెన్సు ద్వారా ఆస్పత్రికి తరలిస్తున్న దృశ్యం



మార్గమధ్యంలో ప్రసవం చేస్తున్న ఆశా కార్యకర్త, గిరిజనులు

గర్భిణికి 108 సిబ్బంది ప్రసూతి సేవలు

వై.రామవరం: దేవరమడుగులు గ్రామానికి చెందిన ముర్ల సంధ్యారాణి అనే గర్భిణికి శుక్రవారం ఉదయం స్థానిక 108 సిబ్బంది ప్రసవం చేశారు. గురువారం రాత్రి నుంచి ఆమెకు పురిటినొప్పులు వస్తున్నా ప్రసవం కాకపోవడంతో శుక్రవారం ఉదయం వై.రామవరం 108కు కాల్ చేశారు. ఆమెను స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలిస్తుండగా మార్గ మధ్యంలో నొప్పులు ఎక్కువ కావడంతో 108 ఈఎంటీ పి.శ్రీనివాసరావు, పైలెట్ రాఘవులు వాహనాన్ని ప్రధాన రహదారి పక్క రోడ్డులో నిలిపి ప్రసవం చేశారు. ఆడబిడ్డ జన్మించగా తల్లీ బిడ్డలను క్షేమంగా స్థానిక ప్రభుత్వాసుపత్రిలో అప్పగించారు.



ప్రసవం అనంతరం తల్లీబిడ్డలతో 108 సిబ్బంది

క్లుప్తంగా...

గృహిణి ఆత్మహత్య


బిందాని దుర్గమ్మ మృతదేహం

పాయకరావుపేట : రాజవరం గ్రామానికి చెందిన మహిళ విష పదార్థం తాగి ఆత్మ హత్య చేసుకున్నట్టు ఎస్‌ఐ జి.శిరీష తెలి పారు. గ్రామానికి చెం దిన బిందాని దుర్గమ్మ కు ఏడేళ్ల క్రితం వివాహం జరిగింది. ఏడాదిగా ఆమెకు మతి స్థిమితం లేకపోవడంతో చికిత్స పొందుతోంది. శుక్రవారం అర్ధరాత్రి సముద్రతీరానికి వెళ్లి గుర్తు తెలియని విషపదార్థం తాగి చనిపోయిందని ఎస్‌ఐ తెలిపారు. దుర్గమ్మకు భర్త, కుమారుడు వున్నారు. మృతురాలి తండ్రి కామేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

గొట్లాంలో పులి సంచారం ?

కె.కోటపాడు : మండలంలో గొట్లాం గ్రామంలో గురువారం రాత్రి పులి సంచరించినట్టు గ్రామానికి చెందిన కొట్యాడ నారాయణమూర్తి అటవీ అధికా రులకు సమాచారం అందించారు. ఆయన గ్రామం నుంచి పాతవలస వెళ్లే మార్గం వైపునకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సమయంలో కొద్దిపాటి దూరంలోనే రోడ్డు దాటేందుకు యత్నిస్తున్న పులి వాహనాన్ని చూసి మరలా కొండ ప్రాంతం వైపు నకు వెళ్ళిందని నారాయణమూర్తి తెలిపారు. దీం తో గురువారం రాత్రి, శుక్రవారం గొట్లాం గ్రామం లో పులి సంచరించిన ప్రాంతంలో పులి పాదము ద్రలను గుర్తించేందుకు అటవీ అధికారులు వచ్చారు. పులి పాదముద్రలు ఏమీ లభ్యం కాలేదని ఫారెస్ట్ సెక్షన్ అధికారి రామారావు, సిబ్బంది వసంత, చిన్నారావు తెలిపారు.

బైకు ప్రమాదంలో విద్యార్థికి గాయాలు

మాకవరపాలెం: రోడ్డు ప్రమాదంలో విద్యార్థి తీవ్రంగా గాయపడ్డాడు. నర్సీపట్నానికి చెందిన దానం మార్య రతన్ విశాఖలో ఇంజినీరింగ్ చదు వుతున్నాడు. గురువారం అర్ధరాత్రి బైకుపై విశాఖ నుంచి నర్సీపట్నం వస్తుండగా కొండలఅగ్రహారం వద్దకు వచ్చే సరికి ప్రమాదానికి గురయ్యాడు. తలకు తీవ్రగాయాలైన మార్య రతన్‌ను స్థానికులు 108లో నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తరలించ గా.. పరిస్థితి విషమించడంతో విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

'నష్ట పరిహారం చెల్లింపులో రెవెన్యూ ప్రమేయం లేదు'

నక్కపల్లి : ఇండస్ట్రియల్ కారిడార్ కోసం ఏపీఐఐసీ సేకరించిన భూములకు నష్ట పరిహారం చెల్లింపుల్లో రెవెన్యూ అధికారులకు సంబంధం లేదని తహ సీల్దార్ సుబ్రహ్మణ్య శాస్త్రి తెలిపారు. గురువారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో పరిహారం చెల్లించే విషయంలో కొంతమంది అధికారులు రైతుల నుంచి రెండు లక్షల రూపాయలు మామూళ్లు డిమాండ్ చేస్తున్నారని సభ్యులు చేసిన ఆరోపణలపై ఆయన వివరణ ఇచ్చారు. ఈ ఆరోపణలతో రెవెన్యూ సిబ్బందికి ఎటువంటి సంబంధం లేదన్నారు. ఏపీఐఐసీ వారే నేరుగా రైతుల ఖాతాల్లో పరిహారం జమ చేస్తారన్నారు. కేవలం రైతుల వివ రాలు సాగు వివరాలు, నిర్ధారించడమే రెవెన్యూ అధి కారుల పని అన్నారు. 57 ఎకరాలకు సంబంధించి తాము అభ్యంతరాల కోసం గ్రామ సభ మాత్రమే నిర్వహించడం జరిగిందన్నారు. తమ సిబ్బంది ఎవరూ రైతుల నుంచి మామూళ్లు డిమాండ్ చేయలే దని, ఎవరైనా డిమాండ్ చేసినట్టు తమకు రాతపూర్వ కంగా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

కడుపునొప్పితో వరద బాధితుడి మృతి

రూ.50 వేలు తక్షణ సహాయం అందజేత


మృతిచెందిన హరీష్ (ఫైల్)


మృతుని కుటుంబ సభ్యులకు తక్షణ సహాయం కింద రూ.50 వేల చెక్కును అందజేస్తున్న దృశ్యం

వీఆర్‌పురం : వడ్డిగూడెం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కోట్ల హరీష్ (25) కడుపునొప్పి (అపెండెక్టైడ్)తో బాధ పడుతూ భద్రాచలంలోని ప్రైవేట్ ఆస్ప త్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతిచెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. వడ్డిగూడెం గ్రామాన్ని వరద నీరు ముంచెత్తడంతో గత పది రోజులుగా గ్రామస్తులంతా ఇళ్లను వదిలి రేఖపల్లిలోని పునరావాస కేంద్రాల్లో తలదాచుకొం టున్నారు. వారిలో ఒకరైన హరీష్ బుధవారం అనారోగ్యం బారినపడ్డాడు. తీవ్ర కడుపునొప్పితో మెలితిరిగిపోవడంతో కుటుంబ సభ్యులు అతడిని తొలుత స్థానిక పీహెచ్‌సీకి తీసు కువెళ్లారు. అక్కడ వైద్యాధికారిని ధనలక్ష్మి చికిత్సచేసి మెరు గైన వైద్యం కోసం కూనవరం మండలంలోని కోతులగుట్ట ఆస్పత్రికి రిఫర్ చేశారు. కాగా మండలాన్ని వరద నీరు చుట్టు ముట్టడంతో రోడ్డు మార్గం పూర్తిగా బంద్ అయ్యింది. దీంతో తహసీల్దార్ ఎన్.శ్రీధర్, ఎస్‌ఐ సీహెచ్.గోపాలకృష్ణ స్పందించి ప్రత్యేక బోట్ ఏర్పాటు చేసి కూనవరం సీహె చ్‌సీకి తరలించారు. అక్కడ వైద్యులు అపెండిక్సైడ్‌గా గుర్తిం చి ప్రాథమిక చికిత్స చేసి బాధుతుడికి శస్త్రచికిత్స చేయా ల్సిన అవసరం ఉందని భద్రాచలం తీసుకువెళ్లాలని సూచిం చారు. దీంతో అతి కష్టం మీద అటవీ మార్గం గుండా అంబు లెన్స్‌లో భద్రాచలం తీసుకువెళ్లగా అక్కడ ఓ ప్రైవేట్ ఆస్ప త్రిలో చికిత్స పొందుతూ హరీష్ మృతిచెందాడు. తిరిగి మృ తదేహాన్ని శుక్రవారం రేఖపల్లికి తీసుకువచ్చి అంత్యక్రి యలు నిర్వహించారు. మృతుడికి భార్య విజయనాగలక్ష్మి రెండేళ్ల పాప, బాబు ఉన్నారు.

రూ.50 వేల సహాయం అందజేత

కడుపు నొప్పితో బాధపడుతూ మృతిచెందిన కోట్ల హరీష్ కుటుంబ పరిస్థితిని ఎమ్మెల్యే ధనలక్ష్మి, జిల్లా కలెక్టర్ సుమి త్‌కుమార్ దృష్టికి తీసుకువెళ్లడంతో తక్షణ సహాయం కింద రూ.50 చెక్కును అందచేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారని తహసీల్దార్ ఎన్.శ్రీధర్ తెలిపారు. చెక్కును మృ తుడి కుటుంబ సభ్యులకు అందచేయడం జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ముత్యాల భవానీ, జెడ్పీటీసీ సభ్యుడు వాళ్ల రంగారెడ్డి , వడిగూడెం సర్పంచ్ సోడె నరసమ్మ,ఎస్సై సీహెచ్.గోపాలకృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

దివ్యాంగుడి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభం


ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న డైరెక్టర్ సత్యనారాయణ

బుచ్చెయ్యపేట : దివ్యాంగుడికి ఇల్లు కట్టించి ఆదుకుం టానని ఇచ్చిన హామీని విశాఖ డెయిరీ ట్రస్టు చైర్మన్ ఆడారి ఆనందబాబు నిలబెట్టుకున్నారు. లారీ క్లీనర్‌గా పనిచేస్తున్న సోమునాయుడుకు రోడ్డు ప్రమాదంలో రెం డు కాళ్లు, చెయ్యి కోల్పోయి కుర్చీకే పరిమితమైన విష యాన్ని ఇటీవల కొమళ్లపూడి వచ్చిన ఆనందబాబు తెలు సుకుని చలించిపోయారు. వైఎస్సార్‌సీపీ సానుభూతిప రుడు, దివ్యాంగుడు అయిన సోమునాయుడుకి సొంత నిధులతో ఇల్లు కట్టించి ఇస్తానని హామీ ఇచ్చారు.

హామీ ఇచ్చిన నాలుగు రోజుల్లోనే సోమునాయుడు ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేయాలని విశాఖ డెయిరీ డైరెక్టర్ సత్యనారాయణకు ఆనందబాబు సూచిం చారు. శుక్రవారం పెదపూడిలో సోమునాయుడు, స్థానిక నాయకుల సమక్షంలో సత్యనారాయణ శంకుస్థాపన చేశారు. ఆనందబాబు పంపించిన స్వీటును సోమునా యుడుకు తినిపించారు. ఎంపీపీ నాగేశ్వరిదేవి, సర్పంచ్ వరప్రిష్ణ, ఎంపీటీసీ రాము, మండల స్టీరింగ్ కమిటీ అధ్య క్షుడు అప్పలరాజు, చింతపాక సర్పంచ్ శ్రీను పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం


సంఘటన స్థలంలో మృతదేహం, (ఇన్‌సెట్) సుభాష్ (ఫైల్)

నక్కపల్లి : జాతీయరహదారిపై ఒడ్డిమెట్ట గొడిచర్లకు మధ్యలో శుక్రవారం గుర్తుతెలియని వాహనం ఢీకొనడం తో యువకుడు దుర్మరణం పాలయ్యాడు. వివరాలు ఇలా ఉన్నాయి. ప్రకాశం జిల్లా ఒంగోలు సాదువానిపాలెం (జరుగుమిల్లి) ప్రాంతానికి చెందిన పాడిబండ్ల సుభాష్ చంద్రబోస్(21) విశాఖపట్నంలో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు చదువుతున్నాడు. శుక్రవారం మోటారు సైకిల్‌పై ఒంగోలు నుంచి విశాఖ వెళ్తుండగా ఒడ్డిమెట్ట సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో సుభాష్ తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడిక క్కడే మరణించాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నక్కపల్లి పోలీసులు తెలిపారు.

మద్యం మత్తులో రోడ్డు ప్రమాదం

నర్సీపట్నం : చెట్టుపల్లి గ్రామ సమీపంలో శుక్రవారం జరి గిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడగా, మరో ముగ్గురు స్వల్పంగా గాయపడ్డారు. రూరల్ ఎస్‌ఐ ఎం.రామారావు అందించిన వివరాలివి. చెట్టుపల్లి గ్రామానికి చెందిన పుల్లేటి నానాజీ(30) ఉదయం మద్యం సేవించి ఐషర్ వ్యాన్‌తో నర్సీపట్నం నుంచి చోడవరం వైపు వెళ్తున్నాడు. తాగిన మైకంలో ఎదురుగా వస్తున్న మూడు ద్విచక్రవాహనాలను ఢీకొట్టాడు. ప్రమా దంలో రోలుగుంట మండలం వెలంకాయలపాలేనికి చెం దిన వెలంకాయల అచ్చియ్యానాయుడు(35), పప్పల నాని నానాజీ, చెట్టుపల్లికి చెందిన పిల్లా గోవింద్(29), పిల్లా రమణమ్మ(30), రాజేశ్వరి గాయపడ్డారు. క్షత గాత్రులను 108 వాహనంలో ఏరియా ఆస్పత్రికి తరలిం చారు. వీరిలో తీవ్రంగా గాయపడిన అచ్చియ్యానాయుడు, నానాజీలను మెరుగైన వైద్యం నిమిత్తం విశాఖ కేజీహె చ్‌కు తరలించారు. క్షతగాత్రులను మండల వైస్ ఎంపీపీ తన్నం రత్నం పరామర్శించారు. ఎస్‌ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భర్త, అత్తమామలపై కేసు

అనకాపల్లిటౌన్ : కులం పేరుతో దూషించిన అత్తమామ లతో పాటు భర్తపై శుక్రవారం కేసు నమోదు చేసినట్టు పట్టణ సీఐ డి.మోహనరావు చెప్పారు. సీఐ అందించిన వివరాలిలా ఉన్నాయి. స్థానిక ఆర్టీసీ ప్రాంతానికి చెందిన సీహెచ్.సౌజన్య తన భర్త అదనపు కట్నం కోసం వేధిస్తు న్నాడని, భర్తకు అత్తమామలు తోడై కులం పేరుతో దూషించారంటూ సౌజన్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు భర్త, అత్తమామలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ చెప్పారు.

బస్సును ఢీకొన్న ఆటో

మల్కాపురం(విశాఖ పశ్చిమ): నగరం నుంచి మల్కాపురం వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సును తప్పించబోయి ఓ ఆటో డ్రైవర్ ఢీకొట్టాడు. దీంతో ఆటో బోల్తా పడడంతో డ్రైవర్‌కు గాయా లయ్యాయి. గాజువాక ఆర్టీసీ అధికారులు తెలిపిన వివరా లిలా ఉన్నాయి. శుక్రవారం మధ్యాహ్నం నగరం నుంచి గాజువాకకు 99 నంబర్ గల బస్సు వస్తుంది. మల్కాపురం పోలీస్‌స్టేషన్ సమీపంలోకి వస్తున్న తరుణంలో అదే మార్గం లో క్రాంతినగర్‌కు చెందిన సింహాచలం అనే ఆటో డ్రైవర్ తన ఆటోను బస్సు నుంచి తప్పించే యత్నం చేశాడు. ఈ క్రమంలో బస్సు ముందు భాగాన్ని ఢీకొట్టాడు. దీంతో ఆటో బోల్తా పడి, సింహచలంకు గాయాలయ్యాయి. బాధి తుడిని స్థానిక ఆస్పత్రికి తీసుకువెళ్లి వైద్యం అందించారు. ఈ ఘటనపై మల్కాపురం పోలీసులకు ఫిర్యాదు చేశామని గాజువాక డిపో మేనేజర్ ప్రవీణా తెలిపారు.

పులి బాధితులకు నష్టపరిహారం చెల్లింపు


రైతులకు నష్టపరిహారం అందిస్తున్న అటవీ రేంజ్ అధికారి రామ్‌నరేష్

చోడవరం : ఇటీవల పెద్దపులి దాడి చేసి చం పేసిన గేదె దూడలకు అటవీశాఖ నష్టపరిహారం అందించింది. గంధవరం గ్రామానికి చెందిన ఇద్దరు పాడి రైతులకు రూ.50వేలు నష్టపరి హారం అందించారు. విశాఖపట్నం ఫారెస్టు అధికారి బి.రామ్‌నరేష్ తమ సిబ్బంది కలిసి బాధిత రైతు కుటుంబాలకు నష్టపరిహారాన్ని అందించారు. ఇటీవల పెద్దపులి అనకాపల్లి జిల్లాలో వీరవిహారం చేసిన విషయం తెలిసిందే. గంధవరం గ్రామ సమీపంలో కొండపక్కన రెం డు రోజుల పాటు మూడు గేదెపెయ్యలపై పులిదాడి చేసి చంపేసిన సంగతి తెలిసిందే. ఎం .అప్పలనాయుడుకు చెందిన రెండు గేదెపె య్యిలకు రూ. 35వేలు, మొల్లి అప్పారావుకు చెం దిన ఒక గేదెపెయ్యికి రూ. 15వేలు నష్టప రిహారం ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రతినిధి, గ్రామసర్పంచ్ పల్లా నర్సింగ రావు, కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షుడు మొల్లి అప్ప లనాయుడు, మాజీ ఎంపీటీసీ మొల్లి ప్రసాద్, పల్లా అప్పలనాయుడు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ TMU University : Largest University in India : AGBSC @ ICAR, B.Tech, B.Sc : Forensic / BDS / Pharma.D, Call : 93468 38173 [V- 268]

Real Estate

FLAT FOR SALE

■ 2 BHK 950 Sft E/W Facing Flats, Ready to Occupy, Close to NH Road, Project in VMRDA Layout, 28 Lakhs (Including Eminities) at Tagarapuvalasa. Ph : 98667 46418 [V- 1372]

■ Flat For Sale : Ready to Occupy, 1460 Sft Individual Block, Free Car Parking, 60 ft GNT Master Plan Road. Opp : Shivajinagar, Sanivada. Cont : 99493 04786, 94402 21200 [V-780458]

■ 36 Laksh, 880 Sft. 2 BHK North & South Facing, Car Parking, Sheela Nagar Venkateswara Colony NH-5 to 200 Matas distance. Ph : 73306 75464, 91336 49558 [V-1140]

■ 3 BHK Flats 1350 Sft North & South Facing with Super Delux Facilities for Sale at P.M.Palem. Ph : 77300 77282, 91336 14883 [V-541]

■ విశాఖపట్నంలో నేషనల్ హైవేపై ఆనుకొని 16 లక్షలకే 2 BHK ఫ్లాట్స్ కలవు. లోన్స్ సౌకర్యం కలదు. 10,000/- రెంట్ ఇవ్వబడును. ఫోన్ : 99665 72345, 77807 93661 [V-5174]

LAND FOR SALE

■ తగరపువలస "Y" జంక్షన్ పోలిపల్లి నేషనల్ హైవే ఫేసింగ్‌తో 20 సెంట్లు (1000 చ॥గ॥) కమర్షియల్ సైట్, ఈస్ట్ ఫేసింగ్‌తో అమ్మకంనకు కలదు. ఆల్ కమర్షియల్ పర్పస్‌కు అనుకూలం. ఫోన్ : 76720 16183 [V-1230]

■ 9.6 Acres Agricultural Land for Sale. S.L. Nagar, Pedapudi Village Butchayyapeta Mandal, Anakapalli Dist. Cont : 92471 02618 [V- 5191]

■ Land for Sale 2.3 Acres Coconuts farm Ready for Layout / farm house Gold Star Junction, Kothavalasa. 8142275083, 9441391840 [G-4962]

PLOT FOR SALE

■ 6,50,000/కే వైజాగ్ సిటీకి అతి చేరువలో సొంత ఇంటి స్థలం, మంచి ఇన్వెస్ట్‌మెంట్ & ఎక్కువ రిటర్న్స్ పొందే అవకాశాం. ఫోన్ : 96526 35807 [V-585]

■ GVMC పరిధిలో 5 లక్షలకే 116 గజాలు స్టీల్‌ప్లాంట్‌కి 7 కి.మీ.లో, దువ్వాడకి 9 కి.మీ.లో, అనకాపల్లి 7 కి.మీ.లో డైరెక్ట్ పార్టీ సేల్. ఫోన్ : 62810 62644 [V- 5200]

■ గజం 3వేలు, 1600/- స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రమే. విశాఖపట్నం సిటీ నుంచి శ్రీకాకుళం హైవే రోడ్, రణస్థలం సమీపంలో. మెయిన్ రోడ్డు పక్కన. Contact Owner : 76619 73283, 83744 82518 [V-1379]

■ కొత్తవలస ఆదిత్యనగర్ నందు ఈస్ట్ ఫేసింగ్‌లో గల 222 గజాలు (40x50) VUDA Plot అమ్మకమునకు కలదు. LP No.28/2010. ఫోన్ : 94937 07906 [V-1375]

■ సింహాచలంకు 5 కి.మీ.దూరంలో వెంటనే ఇల్లు కట్టుకొడానికి 100, 120, 140, 160, 200, 300 చ॥గ॥ స్థలాలు అమ్మకమునకు కలవు. ఫోన్ : 77990 97519 [V- 2048]

■ విశాఖపట్నం-తిమ్మాపురం బీచ్‌రోడ్డుకు అతి సమీపంలో ఉడా అప్రూవల్ లేఅవుట్ నందు నార్త్‌ఫేసింగ్ (40x55) 245 గ॥ స్థలం అమ్మకంనకు కలదు. 77299 50617 [G-461]

SITE FOR SALE

■ INS కళింగ ముందర - చేపలుప్పాడ, 253 గజాలు - ప్లాట్ నెం.110, కాంపౌండ్ వాల్, ద & ప 40'రోడ్లు, ప్లాట్ అమ్మకానికి. ఫోన్ : 79810 40301 [V-1378]

■ కె.కోటపాడుకి 3 కి.మీ దూరంలో మరియు దేవరాపల్లికి 2 కి.మీ దూరంలో 100 గజాల స్థలం with land converson తో అతి తక్కువ ధరలకే కలదు. ఫోన్ : 89196 47956, 63046 50830 [V- 791127]

Services

BUSINESS OFFER

■ ఫుడ్ ఐటమ్స్ తయారు చేసే వారికి 35% సబ్సిడీతో ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా లోన్ ఇవ్వబడును. ఫోన్ : 63015 82696 [V- 9579]

■ వెస్టన్ గ్లోబల్ ట్రేడర్స్ జీరో మార్కెట్ రిస్క్ తో అత్యుత్తమ పెట్టుబడి ప్రణాళికలు ISO సర్టిఫైడ్ కంపెనీతో రోజువారి డబ్బు సంపాదించండి. ఫోన్ : 7288821115/1116. [HA-2585]

GOLD LONS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 76]

OLD AGE HOME

■ వృద్ధుల ఆశ్రమం, పెద్దల ఆసుపత్రి, వైద్యసేవలు, ఫిజియోథెరఫి మరియు మీ ఇంటివద్దకే సేవలు. మురళీనగర్. సెల్: 96404 28395 [V- 791141]

■ యెహోవనిస్ Seniors Citizen Home: వృద్ధుల ఆశ్రమం, పెద్దల ఆసుపత్రి, వైద్యసేవలు, ఫిజియోథెరఫి మరియు మీ ఇంటివద్దకే సేవలు. మాదవదార : 97047 13010 [V- 791140]

■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90103 92178 [V- 791136]

SEPTIC TANK CLEAN

■ విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 93931 55552, 96765 57552 [V-1376]

T.V. REPAIR

■ 93901 94160 SK ఎలక్ట్రానిక్స్ Enggచే. మీ ఇంటి వద్దనే TV, LCD, LED, A/C, ఫ్రిజ్, వాషింగ్ మిషన్స్, మైక్రొటవెన్, అన్ని కంపెనీలు రిపేర్ చేయబడును. 5 సం॥లు వారంటీ. [V-5198]

■ SVS TV రిపేర్స్ : 83677 16961 LED, LCD, A/C, వాషింగ్ మిషన్స్, ఫ్రిజ్, మైక్రోఓవెన్, మీ ఇంటి వద్దనే స్పాట్ రిపేర్ చేయబడును. 25 సం॥ Ex, 5 సం॥ వారంటీ కలదు. [V-791210]

Wanted

■ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేయుటకు 10th పాసైన మేల్ / ఫిమేల్ సెక్యూరిటీ గార్డులు కావలెను. 8 గంటలు డ్యూటీ, 26 రోజులకి జీతం : 12,000/- PF + ESI కలదు. ఫోన్: 99488 42054, 80197 26164 [V-1391]

■ విశాఖపట్నంలో సెక్యూరిటి గార్డ్స్ 35 మంది కావలెను. ఎత్తు 5'.6" 10th పాస్/ఫెయిల్, ఉచిత భోజనం+ నివాసం జీతం:14,000, PF &ESI ✆ 95337 73801 [B-1234919]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉండి పార్ట్/ఫుల్ టైమ్‌గా వర్క్ చేస్తూ 10,000- 15,000 వరకు సంపాదించే అవకాశం. ఫ్రీ బుక్‌లెట్ కొరకు. 8309974722 [G-784286]

■ సాత్వికాస్ మిల్లెట్స్ ఫుడ్ ప్రొడెక్ట్స్ వారి ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడానికి జిల్లాల వారిగా డిస్ట్రిబ్యూటర్ కావలెను. సంప్ర: దివా ఫుడ్ డిస్ట్రిబ్యూటర్స్, www.sathvikas.in ✆ 9014078914, 9966660227. [T-1140410]

■ నిరుద్యోగులకు కారు టెక్నీషియన్, కారు సేల్స్ అసిస్టెంట్స్, Hotel Industry Chef, Food Associate, కంప్యూటర్, టైపింగ్, ఇంగ్లీష్ కోర్సులకు ఉచిత శిక్షణ, హాస్టలు, ఉద్యోగము కల్పించబడును. వయస్సు : 18-30సం॥ వైజాగ్. ఫోన్ : 77024 76339, 90143 50860 [V- 9577]

■ భారత్ బ్యాంక్ హౌసింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్‌లో పనిచేయటుకు బ్రాంచ్ మేనేజర్స్, డ్రైవర్స్, రిసెప్షనిస్టు, టెలికాలర్స్, ప్రోసెసింగ్ మేనేజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. ఫోన్ : 99661 28900 [V-778046]

■ UC INFO - TECH నూతన సంస్థ నందు పనిచేయుటకు (28సం॥లోపు) యువతీ, యువకులు కావలెను. జీ : 20 to 25K, అర్హత : 10th to PG. సంప్ర : 63051 36884 [V-2105]

■ డిటిడిసి కొరియర్ MVP Colony లో చేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. Sal : 10,000/-. ఫోన్ : 91333 83004, 98484 88933 [V-9576]

■ విశాఖపట్నంలోని జనరిక్ మెడికల్ షాపు నందు పని చేయుటకు అనుభవం కలిగిన అభ్యర్థులు కావలెను. సంప్ర॥ 7287878753, 9248519189 [G-556]

■ Speech therapist-1, Occupational therapist-1, Special educator-1 Location: vizianagaram. Call : 81060 30329, 94945 89726. [S-1227261]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిం దిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



సింధిపుట్టులో గ్రామస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర

● జోరు వానలో కొనసాగిన గడప గడపకు మన ప్రభుత్వం
● అరకు ఎమ్మెల్యే పాల్గుణ, జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్రకు ఘన స్వాగతం
● సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు జై కొట్టిన గిరిజనులు

ముంచంగిపుట్టు: ఉదయం నుంచి ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షం, మారోవైపు ఈదురుగాలులు అయినా సరే అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్రలు గొడుగులు చేతపట్టి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలో గల జర్జుల పంచాయతీ పెద్దతమ్మెంగుల, అంబపడా, సోబలడ, బలడ, సింధిపుట్టు గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆయా గ్రామస్తులు ఎమ్మెల్యే, జెడ్పీ చైర్‌పర్సన్‌లకు పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. .జై జగన్ అంటూ నినాదాలు చేశారు. ఎమ్మెల్యే పాల్గుణ, జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్రలు 268 గడపలను సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుతీరుపై ఆరా తీశారు. ముఖ్యమంత్రి సందేశంతో కూడిన బుక్‌లెట్‌ను లబ్ధిదారులకు పంపిణీ చేసి ప్రభుత్వం నుంచి పొందిన పథకాలను వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా సకాలంలో అందుతున్నాయని, ముఖ్యమంత్రి జగనన్న పాలన చాలా బాగుందని ఆనందం వ్యక్తం చేశారు.

పార్టీలకతీతంగా పథకాల అమలు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. పార్టీలకతీతంగా అర్హులందరికీ పథకాలు అమలుచేస్తున్నారన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా నేరుగా లబ్ధిదారులకు పథకాలు చేరుతున్నాయన్నారు.

గిరిజనుల అభ్యున్నతే లక్ష్యం

జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ గిరిజనుల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ఏజెన్సీ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారని చెప్పారు. వైఎస్సార్‌సీపీ పాలననే గిరిజనులు కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, సర్పంచ్‌లు పోర్తిమ్మ, రమేష్, ఎంపీటీసీ సభ్యురాలు సుబ్బలక్ష్మి, ఎంపీడీవో కుమార్, తహసీల్దార్ నర్సమ్మ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పి.మల్లికార్జున్, నాయకులు పద్మారావు, అర్జున్, రాంప్రసాద్, దాసు, జయదేవ్, కొండలరావు, అప్పారావు, బాబూరావు, జగన్, రాంబాబు, ఈవోపీఆర్‌డివో చిన్నాన్న తదితరులు పాల్గొన్నారు.


రోడ్డు పనుల్లో నాణ్యత పరిశీలన



రోడ్డు నాణ్యతను పరిశీలిస్తున్న ఈఈ శ్రీనివాస్ నాయక్, బృందం

గూడెంకొత్తవీధి : సీలేరులో ఇటీవల నిర్మించిన డబుల్ రోడ్డు నిర్మాణ పనుల క్వాలిటీ కంట్రోల్ ఈఈ శ్రీనివాస్ నాయక్, ఇంజినీర్ల బృందం శుక్రవారం పరిశీలించారు. జెన్‌కో చెక్‌పోస్టు నుంచి సీసీహెచ్ క్యాంపు వరకు రోడ్డు నిర్మించారు. రోడ్డు నాణ్యతను పరిశీలించి శాంపిల్స్ సేకరించారు. వీటిని పరీక్షించి రహదారి నాణ్యతను నిర్ధారిస్తామని ఈఈ తెలిపారు. డీఈఈ సత్య భాస్కర్, ఏఈఈ ధనప్రియ, ఆర్‌అండ్‌బీ డీఈఈ శశిధర్, ఏఈఈ భరతుడు తదితరులున్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయాలి



చింతపల్లిలో సభా స్థలాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు తదితరులు

చింతపల్లి రూరల్ : చింతపల్లి పోలీసుస్టేషన్‌పై మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు దాడి చేసి వందేళ్లు పూర్తి అవుతున్న సందర్భంగా ఈ నెల 22 నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణ రాజు కోరారు. ఆయన చింతపల్లిలో శుక్రవారం పర్యటించి సభా స్థలాన్ని పరిశీలించారు. ఈనెల 22న జరిగే సమావేశానికి కేంద్ర, రాష్ట్ర మంత్రులతో పాటు పలువురు ఎమ్మెల్యేలు హాజరవుతున్నారన్నారు. అల్లూరి త్యాగాన్ని గుర్తు చేసుకునేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గిరిజనులు తరలిరావాలని ఆయన కోరారు. అరకు ఎంపీ మాధవి భర్త శివ ప్రసాద్, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య తదితరులున్నారు.

క్లుప్తంగా...

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చింతపల్లి రూరల్ : నర్సీపట్నం నుంచి డౌనూరు వరకు విద్యుత్ వైర్లపై ఉన్న చెట్ల కొమ్మలు తొలగిస్తున్నందున శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ ఏఈ వెంకటరమణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చింతపల్లి, జి.కె.వీధి మండలాల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

నేడు సింగర్భలో సచివాలయ భవనం ప్రారంభం


సింగర్భలో గ్రామ సచివాలయం

జి.మాడుగుల: సింగర్భలో శనివారం గ్రామ సచివాలయ భవనాన్ని అల్లూరి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షురాలు, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ప్రారంభిస్తారని లువ్వాసింగి ఎంపీటీసీ సభ్యుడు రామకృష్ణ తెలిపారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు నామినేటెడ్ పదవుల్లో ఉన్న వారు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు హాజరుకావాలని కోరారు.

పొలాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు


వరి పొలంలో కొట్టుకువచ్చిన ప్లాస్టిక్ బాటిళ్లు, వ్యర్థాలు

గూడెంకొత్తవీధి : ఇటీవల కురిసిన వర్షాలకు పూజారిపాకలు గ్రామానికి చెందిన పలువురు గిరిజన రైతుల వరి పొలాల్లోకి ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లు, చెత్త, చెదారం కొట్టుకువచ్చింది. దీంతో సాగుకు ఇబ్బందులు పడుతున్నామని రైతులు గిరిలక్ష్మి, పూజారి లింగేశ్వరమ్మ, చంటిబాబులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని పంచాయతీ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని వారు చెబుతున్నారు. శుక్రవారం కురిసిన కుండపోత వర్షంతో పెద్ద ఎత్తున పంట పొలాల్లో చెత్త చేరింది. ఈ విషయంపై పంచాయతీ అధికారులు తగిన చర్యలు చేపట్టి తమకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

పొత్తగొందిలో తాగునీటి ఎద్దడి

జి.మాడుగుల: గెమ్మెలి పంచాయతీ పొత్తగొంది గ్రామంలో తాగునీటి సమస్య నెలకొంది. గ్రామానికి రెండేళ్ల క్రితం తాగునీటి పథకం మంజూరైందని, నేటి వరకు కాంట్రాక్టర్ పనులు చేయలేదని, పైపులు ఇతర సామగ్రి నిరుపయోగంగా ఉందని స్థానికులు చెబుతున్నారు. గత్యంతరం లేక తాగునీటి కోసం సుదూరంలోని గెడ్డను ఆశ్రయిస్తున్నామని, కలుషిత నీటి వినియోగంతో రోగాలు ప్రబలే అవకాశాలున్నాయని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు


తాంగులగుడ ఆలయంలో బారులు తీరిన భక్తులు


ఎంపీపీ పాఠశాలలో ఉట్టి కొట్టేందుకు ప్రయత్నిస్తున్న బాలుడు


చిన్ని కృష్ణుడు, గోపిక వేషధారణలో చిన్నారులు

సాక్షి, పాడేరు: శ్రీకృష్ణాష్టమి వేడుకలు పాడేరు, అరకులోయ, రంచచోడవరంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇంటి ముంగిళ్లను అందమైన రంగవల్లులతో ముస్తాబు చేశారు. గృహాల్లో చిన్ని కృష్ణుడి పాద ముద్రల నమూనాలతో ప్రత్యేకంగా అలంకరించారు. శ్రీ కృష్ణునికి పూజలు చేసి, వివిధ రకాల పిండి వంటలతో నైవేద్యం సమర్పించారు. శ్రీకృష్ణుని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు జరిపారు. శ్రీకృష్ణుని ప్రతిమను ఊరేగించారు. చిన్ని కృష్ణుడు, గోపిక, రాధ వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. మధ్యాహ్నం అన్నసమారాధన కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం ఉట్టి కొట్టే కార్యక్రమంలో చిన్నారులు, యువకులు సందడి చేశారు. వాడవాడలా పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. కృష్ణాష్టమి వేడుకలు పురస్కరించుకొని గ్రామాల్లో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.

అరకులోయ రూరల్: అరకులోయ మండలంలోని తాంగులగడ, అరకులోయ, పద్మాపురం, సుంకరమెట్ట, పెదలబుడు, కొత్తవలస, పప్పుడువలస, యండపల్లివలస, సరభగుడ గ్రామాల్లో దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులతో కళకళలాడాయి.

ముంచంగిపుట్టు: సుజనకోట పంచాయితీ కుమ్మరిపుట్టు గ్రామంలో గ్రామస్తులు శ్రీకృష్ణుని ప్రతిమను ఊరేగించారు. భజన కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక సీఆర్‌పీఎఫ్ బేస్ క్యాంప్‌లో సీఆర్‌పీఎఫ్ పోలీసులు శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

గూడెంకొత్తవీధి : స్థానిక మండల పరిషత్ పాఠశాలలో చిన్నారులు రాధాకృష్ణుల వేషధారణ చేసి ఆటపాటతో సందడి చేశారు. హెచ్ఎం కాశేశ్వరరావు, ఉపాధ్యాయులు రవి, పావని పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలో పలు గ్రామాల్లో దేవాలయాలు, ఇళ్లలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

చింతపల్లి రూరల్: తాజంగిలో జరిగిన వేడుకలో భారీ అన్నసమారాధన నిర్వహించారు. బీటాలైన్ గుడి వద్ద వేడుకలు ఘనంగా నిర్వహించారు.

రంపచోడవరం: స్థానిక రంపరోడ్డులో కృష్ణుని ఆలయం వద్ద కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జీవీకె పాఠశాలలో జరిగిన వేడుకలు చిన్నారులు గోపికా, కృష్ణుని వేషాధారణలో అలరించారు.

అడ్డతీగల: పవనగిరి క్షేత్రంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పవనగిరి క్షేత్రం వ్యవస్థాపకులు తణుకు వెంకటరామయ్య విజయలక్ష్మి దంపతులు ఆధ్వర్యంలో ఉదయాన్నే శ్రీ కోదండ రామాలయంలో పూజాధికాలు చేపట్టారు. సుదర్సన హోమం నిర్వహించారు. విద్యార్థులచే ఉట్టి కొట్టే ఉత్సవం జరిపారు. విద్యార్థులు శ్రీ కృష్ణుడు, రాధా, రుక్మిణి వేషధారణలు ఆకట్టుకున్నాయి. వేషదారణలతో మెప్పించిన బాల బాలికలకు బహుమతులు అందజేశారు. గాజు టలు, పెన్నులు పంపిణీ చేశారు. తీర్థప్రసాద వితరణ గావించారు.

రాజవొమ్మంగి: శ్రీకృష్ణుని గుడి వద్ద వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం జరిగిన వేడుకలో యువత, చిన్నారులు ఒకరిపై ఒకరు రంగునీళ్లు జల్లుకుంటూ..ఉట్టి కొట్టే కార్యక్రమంలో సందడి చేశారు.

రహదారులు జలమయం


పెదబయలులో ఉధృతంగా ప్రవహిస్తున్న మత్స్యగెడ్డ


డుంబ్రిగుడలో కురుస్తున్న వర్షం


కొయ్యూరులో కురుస్తున్న వర్షం

అరకులోయ రూరల్/ డుంబ్రిగుడ/అనంతగిరి/ పెదబయలు/ ముంచంగిపుట్టు/కొయ్యూరు/చింతపల్లి రూరల్: ఏజెన్సీలో శుక్రవారం ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. గెడ్డలు, వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాల్లో వర్షపునీరు భారీగా చేరింది. రహదారులు జలమయమయ్యాయి. పలు గ్రామాల్లో జరిగిన వారపు సంతలు బోసిపోయాయి. గెడ్డల ఉధృతితో పలు ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వరద నీటి ఉధృతకు పొలాల్లో మట్టి దిబ్బలు కొట్టుకు వచ్చి మెటలు వేశాయి. ఈదురుగాలులతో చెట్లు నేలకొరిగాయి. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. పొలాల్లో వర్షపునీరు చేరింది.

96 మందికి వైద్య పరీక్షలు


కొక్కిరాపల్లి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న పీహెచ్ఎన్ గౌరీ

జి.మాడుగుల: పాలమామిడి పంచాయతీ కొక్కిరాపల్లి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 96 మంది విద్యార్థినులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేసినట్టు పీహెచ్ఎన్ గౌరీ, హెచ్‌వీ బి.రత్నం చెప్పారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. హెచ్ఎం డి.రాంబాబు, ఉపాధ్యాయురాలు జానకమ్మ, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యార్థిని మృతి


మృతి చెందిన విద్యార్థిని గీతామాధురి

చింతపల్లి: మండలంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో పదో తరగతి చదువుతున్న పుటుకూరి గీతామాధురి(15) ఆకస్మికంగా మృతి చెందింది. వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలో ఈ నెల 22న నిర్వహించనున్న అల్లూరి సీతారామరాజు వందేళ్లు వేడుక నేపథ్యంలో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించి రిహార్సల్స్ చేస్తుండగా కళ్లు తిరిగి పడిపోయినట్టు ప్రత్యేకాధికారి పార్వతమ్మ చెప్పారు. విద్యార్థిని గీతామాధురిని తాజంగి పీహెచ్‌సీకి తరలించగా చింతపల్లి సీహెచ్‌సీకి సిఫార్సు చేశారని, మార్గమధ్యలో ఆమె మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించినట్టు తెలిపారు. విద్యార్థిని గీతామాధిరి మడిగుంట గ్రామానికి చెందినట్టు పేర్కొన్నారు.

వరద బాధితులకు భోజనం పంపిణీ


భోజనం ప్యాకెట్లు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

వీఆర్ పురం: రేఖపల్లి పునరావాస కేంద్రంలో ఉన్న వరద బాధితులకు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకుడు మాచర్ల గంగులు, రేఖపల్లి ఎంపీటీసీ సభ్యురాలు బంధం విజయలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ చేశారు. వడ్డిగూడెం సర్పంచ్ సోడె నరసమ్మ, శ్రీరామగిరి ఆలయ చైర్మెన్ రేవు బాలరాజు, పార్టీ నాయకులు ముత్యాల గౌతమ్, మామిడి వెంకటరమణ, మోడెం నరేష్, ముంజపు పోసి, ముత్యాల జయరాజ్, మోడెం రాజేష్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రావణలక్ష్మి పూజలు


పూజలు చేస్తున్న భక్తులు

రంపచోడవరం: శ్రావణమాస పూజలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రావణమాసం నాల్గవ శుక్రవారం సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిపారు. స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయంలో అర్చకుడు అద్దంకి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

క్లుప్తంగా...

ప్రత్యేక అలంకరణలో దారాలమ్మ దర్శనం



గూడెంకొత్తవీధి: శ్రావణమాసం చివరి శుక్రవారం పురస్కరించుకుని మన్యం ప్రజల ఆరాధ్యదైవం దారాలమ్మతల్లి ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. చింతపల్లికి చెందిన దార్లపూడి రాము దంపతులు నిమ్మకాయలు, ఇతర పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అనంతరం మధ్యాహ్నం అన్నసమారాధన ఏర్పాటు చేశారు. అనేక ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

చుక్కల జింక హల్‌చల్



జనావాసాల సమీపానికి వచ్చిన చుక్కల జింక

రాజవొమ్మంగి: మండలంలోని వైకుంఠపురం సమీప అడవుల నుంచి ప్రధాన రహదారిపైకి వచ్చిన ఓ చుక్కల జింక శుక్రవారం సాయంత్రం హల్‌చల్ చేసింది. గ్రామానికి ఇరువైపులా కొండలు ఉండటం వల్ల అడవిని వీడి జనావాసాల్లోకి చేరుకుంది. కాసేపటికి అది మెల్లగా తిరిగి అడవి బాట పట్టింది. ఇక్కడ పరిసరాల్లో పలు చుక్కల జింకలు కనిపించడం విశేషం.

ముకుందా మురారి..



బుచ్చెయ్యపేట మండలం ఎల్బీపురంలోని కృష్ణాలయంలో పూజలు చేస్తున్న విప్ ధర్మశ్రీ



నర్సీపట్నం మండలం గబ్బాడ స్వామివారి ఆలయంలో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్



స్వామివారిని దర్శించుకుంటున్న ఎంపీ సత్యవతి, విష్ణుమూర్తి

నల్లనయ్య, వెన్నదొంగ, చిలిపి కృష్ణయ్య సర్వాంతర్యామి అయిన శ్రీకృష్ణ పరమాత్ముని జన్మదినాన్ని శుక్రవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భక్తులు భక్తి ప్రపత్తులతో నిర్వహించుకున్నారు. పవిత్ర శ్రావణ మాసంలో శ్రీకృష్ణుడి జన్మాష్టమిని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కృష్ణనామం, పూజలు, శ్రీకృష్ణ వేషధారణలు, ఉట్లు, కోలాటాల ఉత్సవాలతో జిల్లా అంతటా కృష్ణతత్వం ఉట్టి పడింది. ఊరూవాడా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.

- గోపికలు, కన్నయ్య వేషధారణలో చిన్నారుల సందడి
- ఉత్సాహంగా ఉట్లు, కోలాటాలు
- ఆనందంలో ఆబాలగోపాలం..



రావికమతం:కొత్తకోట హైస్కూల్‌లో గోపిక వేషధారణలో చిన్నారులు

వీఆర్‌పురం(అల్లూరి సీతారామరాజు జిల్లా): గ్రామాన్ని వరద నీరు చుట్టుముట్టినా యువకులు లెక్కచేయకుండా ఉట్టికొట్టి కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించి, తమ భక్తిభావాన్ని చాటుకున్నారు. సీతంపేట గ్రామాన్ని పదిరోజులుగా వరద నీరు చుట్టుముట్టింది. ప్రధాన రహదారి పూర్తిగా ముంపునకు గురైంది. ప్రతి సంవత్సరం కృష్ణాష్టమి వేడుకలు జరుపుకొనే ప్రదేశంలోనే వరద నీటిలో శుక్రవారం యువకులంతా ఉట్టికొట్టి వేడుకలు నిర్వహించారు. వడ్డిగూడెం కాలనీ, వీఆర్‌పురం పెట్టవీధి తదితర ప్రాంతాల్లో కూడా కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.



సీతంపేటలో వరద నీటిలో ఉట్టికొడుతున్న యువకులు

కృష్ణాష్టమి వేడుకల్లో ఎంపీ సత్యవతి దంపతులు

అనకాపల్లి టౌన్: పట్టణంలోని గవరపాలెం గౌరీపంచాయతన ఆలయంలో ఆవరణలో శ్రీకృష్ణుడిని ఎంపీ సత్యవతి, విష్ణుమూర్తి దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. చిన్నారుల గోపికల వేషధారణను తిలకించారు. అంతకుముందు గౌరీ దేవి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ అధ్యక్షుడు, సభ్యులు బొడ్డేడ సన్యాసినాయుడు, బుద్ద రమణాజీ, కర్రి సూర్యనారాయణ పాల్గొన్నారు.



మాడుగుల: కృష్ణుడి వేషధారిని అభినందిస్తున్న జిల్లా స్త్రీ శిశు సంక్షేమ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ అనురాధ



అనకాపల్లిలో కృష్ణుడి వేషధారణలో చిన్నారులు, కోలాటం ఆడుతున్న మహిళలు



అడ్డతీగల పవనగిరి క్షేత్రంలో శ్రీకృష్ణుడు, రాధా, రుక్మిణి వేషధారణలో విద్యార్థులు

నిరంతర సాధనతోనే ఉన్నత శిఖరాలు



గాయకులను పర్యవేక్షిస్తున్న సినీ నేపథ్య గాయని మాళవిక

- శ్రీ ప్రకాష్ 46వ వ్యవస్థాపక దినోత్సవంలో సినీ నేపథ్య గాయని మాళవిక

పాయకరావుపేట: ప్రముఖ సినీ నేపథ్య గాయని మాళవిక సందడి చేశారు. స్థానిక శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల 46వ వ్యవస్థాపక దినోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరయ్యారు. ఆమె పర్యవేక్షణలో గాతా రహే మేరా దిల్ విద్యార్థుల పాటలు అలరించాయి. ఇందులో భాగంగా శ్రీప్రకాష్ విద్యా సంస్థలకు చెందిన తుని, పాయకరావుపేట, అన్నవరం, పెద్దాపురం, కాకినాడ, రాజమహేంద్రవరం శాఖలకు చెందిన విద్యార్థులకు జూనియర్ విభాగంలోనూ, ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు సీనియర్స్ విభాగంలోనూ ఈ పాటల పోటీలు నిర్వహించారు. నాలుగు రౌండ్లలో ఫైనల్స్ పోటీలు జరిగాయి. న్యాయ నిర్ణేతలుగా విశాఖపట్నం జాన్ మ్యూజికల్ అకాడమీ డైరెక్టర్ ఎ.ఎస్.జాన్, వయోలిన్ విద్వాంసులు ఎ.సత్యవిశాల్ వ్యవహరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాళవిక మాట్లాడతూ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారని, వీరు మరింత సాధన చేస్తే మంచి గాయకులుగా రాణించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటువంటి పోటీలు వారిలో అంతర్గత ప్రతిభను వెలికి తీస్తాయన్నారు. నిరంతరమైన సాధన ఉన్నత శిఖరాలకు చేరుకునే మార్గాన్ని సుగమం చేస్తుందని, నేటీ పోటీ ప్రపంచంలో అన్ని రంగాల్లో ఆసక్తి కనబరుస్తున్నారని, దానికి తగినట్లుగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని, అప్పుడే వారు కోరుకున్న రంగంలో స్థిరపడగలరని సూచించారు. అనంతరం విజేతలకు బహుమతులు, జ్ఞాపికలు ప్రదానం చేశారు. శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి విజయ్ ప్రకాష్, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడు సోనీవుడ్, సీనియర్ ప్రిన్సిపాల్ ఎం.వి.వి.ఎస్ మూర్తి, వి.వి.ఎస్.బి బంగ్రారాజు, డాక్టరు కె.వీర్రాజు, భానుమూర్తి, శ్రీనివాస్, సీతారాణి, ముక్తార్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సామాన్యుల జీవన శైలిలోనే రావిశాస్త్రి రచనలు

- ఆర్‌కే ఆస్పత్రి ఎండీ డాక్టరు కృష్ణమూర్తి



రావిశాస్త్రి శత జయంతి సభలో ప్రజా సాహితీ ప్రత్యేక సంచిక ఆవిష్కరించిన కృష్ణమూర్తి

తుమ్మపాల: సామాన్యుల జీవన శైలిలోనే రచనలు చేసిన ప్రజా రచయిత, సామాజిక న్యాయవాదిగా రాచకొండ విశ్వనాథ శాస్త్రి (రావి శాస్త్రి) గుర్తింపు పొందారని ఆర్‌కే ఆస్పత్రి ఎండీ డాక్టరు వి.కృష్ణమూర్తి తెలిపారు. జన సాహితీ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం తుమ్మపాల శాఖా గ్రంథాలయంలో రావిశాస్త్రి శత జయంత్యుత్సవ సభ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వి.కృష్ణమూర్తితోపాటు రావిశాస్త్రి కుమారుడు, న్యాయవాది రాచకొండ ఉమాకుమార్ శాస్త్రి, టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భానుమూర్తి, తెలుగు అధ్యాపకురాలు వికేటి.మహలక్ష్మి, జన సాహితీ జిల్లా అధ్యక్షుడు శివాజీరావు విచ్చేసి ప్రజా సాహితీ ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ రావిశాస్త్రికి పాటలు పాడటం ఇష్టమని, రచనలతోపాటు, పలు సినిమాల్లో సంభాషణలు అందించారని గుర్తు చేశారు. టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భానుమూర్తి మాట్లాడుతూ తన కళ్లతో చూసిందే కథలుగా రాసేవారని, అందుకే ఆయన రచనలు సామాన్యుల జీవితాలకు దగ్గరగా ఉంటాయన్నారు. అందుకే కవిత్వం లేకుండా ఆయన కథలు ఉంటాయన్నారు. జన సాహితీ జిల్లా అధ్యక్షుడు శివాజీరావు మాట్లాడుతూ రావిశాస్త్రి తుమ్మపాలలోనే తన యవ్వనంలో జీవించారని, ఆయన కథలకు మూలం ఇక్కడ ప్రజలేనని అన్నారు. రాపేటి, మార్టూరు, వంటి ఇంటి పేర్లు ఆయన కథల్లో ఉంటాయన్నారు.అనంతరం జన సాహితీ సభ్యులు రావిశాస్త్రిపై ఛాయ రాజ్ రాసిన ఎకంకిక దంగాలండి బావు, ఛాత్రి బావుకు దండాలు కథను ప్రదర్శించారు. జన సాహితీ జిల్లా కార్యదర్శి నూకాచారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అమెరికన్ కాన్సులేట్ జనరల్ ప్రతినిధుల సందర్శన



అమెరికన్ కాన్సులేట్ జనరల్ ప్రతినిధులను సత్కరిస్తున్న అధ్యాపకులు

మద్దిలపాలెం(విశాఖ తూర్పు): డాక్టర్ వి.ఎస్.కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలను శుక్రవారం అమెరికన్ కాన్సులేట్ జనరల్ హైదరాబాద్ ప్రతినిధులు సలీం ఖాదర్, జో క్రిష్టపర్ సందర్శించారు. ఏయూలోని అమెరికన్ కార్నర్ ద్వారా యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌లో భాగంగా విద్యార్థులు, అధ్యాపకులకు వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్‌కోర్ ఇంగ్లిష్ క్లబ్ యాక్టివిటీస్ ద్వారా విద్యార్థుల్లో ఆంగ్ల భాషా ప్రావీణ్యం పెంపొందించవచ్చన్నారు.